క్లుప్తంగా

వేణుగోపాలస్వామికి నవనీతసేవ



నవనీత సేవలో స్వామివారు

జామి: కొత్త భీమసింగి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు గురువారం నవనీతసేవ నిర్వహించారు. రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారిని వెన్నతో అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన చేశారు.

ఉత్సాహంగా 'ఆడుదాం-ఆంధ్రా'



కబడ్డీ పోటీల్లో కోటగంద్రేడుపై విజయం సాధించిన ఆనందపురం జట్టు

గుర్ల: 'ఆడుదాం- ఆంధ్రా' మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా ల మైదానంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. కోటగంద్రేడు, ఆనందపురం మధ్య జరిగిన పోటీలో ఆనంద పురం, పకీరు కిట్టాలిపై చింతలపేట, పెనుబర్తిపై తెట్టంగి జట్టు విజయం సాధించింది. క్రికెట్ పోటీల్లో వల్లాపురం జట్టుపై జమ్ము, సొలిపిసోమరాజుపేటపై కెల్ల జట్టు విజయం సాధించింది.

గిరిజన గ్రామంలో వైద్యశిబిరం



వైద్యశిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

శృంగవరపుకోట: ఎస్.కోట పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామం రేగపుణ్యగిరిలో కొట్టాం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గురువారం వైద్యశిబిరం నిర్వహించారు.ముందుగా శిబిరంలో 57 మందికి వివిధ వైద్యపరీక్షలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు బీపీ, హెచ్‌బీ, ఆర్‌బీఎస్ వంటి పరీక్షలు చేశారు. జ్వర లక్షణాల అనుమానం ఉన్న వారి నుంచి రక్తనమూనాలు సేకరించారు. సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ కె.సుశీల, ఏఎన్ఎం టి.ఎస్.కళావతి, హెచ్‌ఏ టి.శంకరరావు, ఆశ కార్యకర్తలు సేవలందించారు.

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

కొత్తవలస: మండలంలోని దత్తి గ్రామంలో మరిడిమాంబ తీర్థం సందర్భంగా శుక్రవారం సాయంత్రం పండు మెమోరియల్ ఆహ్వాన వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారు =లు పాల్గొంటారని, విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆక్రమణల గుర్తింపు



లేఅవుట్ రోడ్డులో ఆక్రమణలు గుర్తించి వేసిన మార్కింగ్

శృంగవరపుకోట: మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ పరిధిలోని లేఅవుట్‌లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని పంచాయతీ పాలకవర్గం గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు కొద్దిరోజుల క్రితం లేఅవుట్ స్థలాన్ని పరిశీలించారు. గురువారం మార్కింగ్ చేసి రాళ్లు పాతారు. లేఅవుట్ కోసం వేసిన 60 అడుగుల రోడ్డులో 1.02 ఎకరాల డీపట్టా భూమితో పాటు చెరువు స్థలం ఆక్రమణలకు గురైనట్లు రెవెన్యూ ఉద్యోగులు గుర్తించారు.

అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల రూరల్: మొక్కజొన్న పంటకు ఆశిస్తున్న కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి పూర్ణిమ సూచించారు. మండలంలోని మొయిదలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కత్తెర పురుగు గుడ్లు గమనించిన వెంటనే ఎకరాకు లీటర్ వేప నూనె, 500 ఎంఎల్ క్లోరిఫైరిపాస్ పిచికారీ చేయాలని సూచించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఈమామెక్టిన్, బెన్జోయేట్ ఎకరాకు 800 గ్రాములు సాయంత్రం వేళలో మొక్క సుడిలో ఆకులు బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తప్పనిసరి



బొండపల్లి: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తప్పనిసరి అని, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గుర్తించాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు చెప్పారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు వీఓఏలకు నిర్వహించనున్న శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచా యతీలో ఆదాయ వనరుల ఆధారంగా గ్రామాల్లో కావాల్సిన మౌలికవసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ఎంపీడీ వై.వి.రాజేంద్ర, ఈఓపీ ఆర్డీ సీహెచ్.సుగుణాకరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గంట్యాడ: మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

గంట్యాడ: గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పాటు పడాలని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు గురువారం శిక్షణ ఇచ్చారు. అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు గ్రామాల్లో తరచూ పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామాల్లో తక్షణం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి ఈ-గ్రామస్వరాజ్య యాప్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఎంపీడీఓ వై.భవాని, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గుర్ల: మాట్లాడుతున్న సూర్యనారాయణరాజు

సమష్టిగా పనిచేస్తేనే అభివృద్ధి

గుర్ల: ప్రజల సహకారంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ శీర అప్ప లనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. పంచాయతీలకు వచ్చిన నిధులు, ఆదాయ వన రులను సద్వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

21న వైఎస్సార్‌సీపీ సమావేశం

బొండపల్లి: గొట్లాం గ్రామంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు మండల వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. వైఎస్సార్ చేయూత, ఆసరా సంబరాల నిర్వహణతో పాటు ఈనెల 25న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భీమిలి పర్యటనను విజయవంతం చేయడంపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

దత్తిరాజేరులో..

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ మండల నాయకుల సమావేశం దత్తిరాజేరులోని జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు నివాసం వద్ద ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరై వైఎస్సార్ ఆసరా, చేయూత సంబరాల నిర్వహణపై దిశానిర్దేశం చేస్తారని చెప్పారు.

రెండు గ్రామాల్లో డ్రోన్ సర్వే

వేపాడ: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని సోంపురం, అరిగిపాలెం గ్రామాల్లో గురువారం డ్రోన్ సర్వే పూర్తి చేశామని తహసీల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. మరో 9 గ్రామాల్లో డ్రోన్ సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్ సర్వే పూర్తి కాగానే ఓఆర్ఐ మ్యాప్‌లు వస్తాయని, వాటి ఆధారంగా క్షేత్రస్థాయిలో సమగ్ర భూరీసర్వే చేపడతామని చెప్పారు.శింగరాయి గ్రామంలో ప్రభుత్వ, జిరాయితీ భూములు కలిపి 697.14 ఎకరాలు, సోంపురంలో 1208.87 ఎకరాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. సర్వేలో మండల సర్వేయర్ అప్పలనాయుడు సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.



సోంపురంలో డ్రోన్ సర్వే చేపడుతున్న సర్వే సిబ్బంది

విజేతలకు బహుమతుల ప్రదానం

చీపురుపల్లిరూరల్: అలజంగి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు, ఆటల పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులు అందజేయడానికి గ్రామ వలంటీర్ బి.సూరి ఆర్థిక సహాయం చేశారు.అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బి.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ పూర్వం నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రతీ ఏడాది ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు బి.గోపీకుమార్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు డి.రాము, నాయకులు వి.రాము తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు

అపరాలకు అపార నష్టం

బొండపల్లి: కొద్ది రోజులుగా కురుస్తున్న పొగమంచు కారణంగా అపరాల పంటకు తీవ్రనష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు. గజపతినగరం సబ్ డివిజన్ పరిధి లోని నాలుగు మండలాల్లో ఖరీఫ్ వరి కోతల తర్వాత సుమారు 10 వేల హెక్టార్లల్లో పెసర, మినుము పంటను రైతులు సాగు చేశారు. ఇటీవల మిఛాంగ్ తుఫాన్ కారణంగా కొంత విస్తీర్ణంలో పంటలకు నష్టం వాటిల్లింది. మిగిలిన పంట అయినా చేతికి అందుతుందనుకున్న రైతుల ఆశలపై పొగమంచు నీళ్లు చల్లింది. మంచుకారణంగా పూత , పిందెలు మాడిపోయి రాలిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బొండపల్లి సమీపంలో పెసర పంటపై దట్టంగా కురుస్తున్న పొగమంచు

నేడు అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం

దత్తిరాజేరు: మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం ఓ ప్రకటనలో సూచించారు.విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల19న ఆవిష్కరించనున్న నేపథ్యంలో సంఘీభావంగా గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేయాలని పేర్కొన్నారు.ఎంపీపీ, జెడ్పీటీసీ ఇతర ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఏఎన్ఎం మృతికి సంతాపం

కొత్తవలస: మండలంలోని అరకు-విశాఖ రోడ్డులో తాడివానిపాలెం జంక్షన్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఎన్ఎం ఎం. ఇందిరాబాయ్ మృతి చెందారు. ఆమె మృతికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆమె కుంటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు.

వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం రేపు

గంట్యాడ: ఈ నెల 20న మండలంలోని కొండతామరపల్లి కల్యాణ మంటపంలో వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రంధి రామునాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు పెదమానాపురంలో వైద్యశిబిరం

దత్తిరాజేరు: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మండలంలోని పెదమానాపురంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీ ఓ సుబ్రహ్మణ్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.నిష్ణాతులైన వైద్యులు శిబిరంలో ఉచితంగా సేవలందిస్తారని, వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఎంపిక చేసి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ కార్పొరేట్ ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారని తెలిపారు. సచివాలయ పరిధి ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

టీడీపీ, ఎల్లోమీడియావి శవరాజకీయాలు

- గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నాం
- టీడీపీ పాలనలో ఏం చేశారో చెప్పాలి..?: ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: తెలుగు దేశం పార్టీ నాయకులు సిగ్గు, మానాభిమానాలు లేని రాజకీయాలు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మండిపడ్డారు. ఎమ్మెల్యే గురువారం 'సాక్షి'తో మాట్లాడుతూ ఇటీవల మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ పరిధి చిట్టంపాడు గ్రామానికి చెందిన మహిళ మాదల గంగమ్మ అనారోగ్యంతో విశాఖలో చని పోవడం, ఆమె మృతదేహాన్ని డోలీపై చిట్టంపాడు గ్రామానికి తీసుకెళ్లాల్సి రావడం దురదృష్టకర పరిణామం అన్నారు. అటువంటి పరిస్థితులు తలెత్తకూడదనే గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామన్నారు. శవరాజకీయం అంటే ఏమిటో టీడీపీ నేతలని చూసి తాను తొలిసారిగా తెలుసుకున్నానని అన్నారు. గంగమ్మ మృతిని టీడీపీ వారు తమ పచ్చ పత్రికల్లో, చానళ్లలో చూపించి జగన్‌మోహన్ రెడ్డి సర్కారు గిరిజనానికి ఏమీ చేయలేదని చెప్పాలని పడుతున్న ఆరాటం వారి దిగజారుడు తనానికి సాక్ష్యమన్నారు. 1983 నుంచి 2003 వరకు 20 ఏళ్లు, మళ్లీ 2009-2019 వరకు ఎమ్మెల్యేగా అధికారం వెలగబెట్టిన కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు గిరిజన గ్రామాలకు ఏం చేశారో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో ఎన్ని గిరిజన గ్రామాలున్నాయో టీడీపీ నేతలకు తెలుసా అంటూ నిలదీశారు. గతేడాది సెప్టెంబర్ 19న తాను ధారపర్తి పంచాయతీలో గిరిశిఖర గ్రామాలకు నడిచివెళ్లి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమ నిర్వహించానన్నారు. కేంద్రంతో మాట్లాడి అటవీశాఖను ఒప్పించి, భూముల బదలాయింపు చేయించి, పల్లపుదుంగాడ నుంచి ధారపర్తి వరకు రూ.5కోట్లతో రహదారి నిర్మాణ పనులు చేయిస్తున్నామని, రోడ్డు ఫార్మేషన్ అయ్యిందని, తారు వేయాల్సి ఉందన్నారు. గతంలో నడకదారి మాత్రమే ఉన్న గ్రామాల నుంచి నేడు 18 ఆటోలు తిరుగుతున్నాయన్నారు. తాజాగా పీవీటీజీ నిధులు రూ.10.65 కోట్లుతో మెట్టపాలెం నుంచి చిట్టంపాడు మీదుగా గూనపాడు వరకు 8 కిలోమీటర్ల రోడ్డు, రూ.2.65 కోట్లతో వేపాడ మండలంలో పి.కె.ఆర్.పురం నుంచి గదబవలస వరకు రోడ్డు మంజూరు చేయించామన్నారు. వేపాడ మండలంలో మారిక రోడ్డుకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిధులు ఇచ్చారని... మీ చంద్రన్న ఏమిచ్చారో, మీరు ఏం తెచ్చారో చెప్పాలన్నారు. పచ్చకామెర్ల రోగులైన పచ్చనేతలకు అభివృద్ధి పనులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పల్లపుదుంగాడలో ఇంటింటికీ కుళాయిలు వేసి తాగునీరు ఇచ్చామని, పొర్లు, కురిడి, గూనపాడు, ధారపర్తి గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. సిగ్గులేని దేశం నేతలు వాగే వాగుళ్లకు కొన్ని పత్రికలు చానళ్లు తాళం వేస్తున్నాయన్నారు. తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు.



గెడ్డ దాటి ధారపర్తి గ్రామానికి వెళుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు(ఫైల్)

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

చీపురుపల్లి: విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 206 అడుగుల భారీ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఈనెల 19న ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మండల ఎస్సీ, ఎస్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని జెడ్పీటీసీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ సమగ్రత,సామాజిక న్యాయం కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన గొప్పతనాన్ని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 404 కోట్లు ఖర్చు చేసి విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇందుకు సంఘీభావంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేయనున్నామని చెప్పారు. మండలంలోని ఎస్సీలు,ఎస్టీలు, బీసీలు అంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ నాయకులు మంగళగిరి శ్రీనివాసరావు,కోరుకొండ దాలయ్య,రేగాన ఆదినారాయణ,పోలరాజు,సిమ్మాల అప్పన్న, బవిరి రవిశంకర్, బంగారి కనకరాజు, చిన్నరాము, రాము,నాగేంద్ర,శివ,రవి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్సీ,ఎస్టీ నాయకులు

ఘనంగా గ్రామదేవతల తీర్థం



లక్కవరపుకోట: రేగలె పూజలందుకుంటున్న మరిడిమాంబ అమ్మవారు



వేపాడ: వీలుపర్తిలో పైడితలమ్మ ఆలయం వద్ద భక్తులు



వేపాడ: పెదగుడిపాలలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

లక్కవరపుకోట/ కొత్తవలస: ఎల్.కోట మండలంలోని రేగ గ్రామంలో మరిడిమాంబ, రంగరాయపురంలో పరదేశమ్మ, కొత్తవలస మండలంలోని తుమ్మి కాపల్లిలో ముత్యాలమ్మ, ఉత్తరాపల్లిలో పరదేశమ్మతల్లి తీర్థ మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవార్లను గ్రామ స్తులతో పాటు చుట్టుపక్క గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శిం చుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వేపాడ మండలంలో..

వేపాడ: మండలంలోని పెదగుడిపాల, వీలుపర్తిలో గ్రామదేవతల తీర్థం, పెదగుడిపాలలో లక్ష్మీనరసింహస్వామి తీర్థం గురువారం వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచి పెదగుడిపాల, వీలుపర్తి గ్రామాల్లో అమ్మవార్లకు పెదగుడిపాలలో లక్ష్మీ నర సింహస్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వీలుపర్తిలో మహిళల కోలాటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పెదగుడిపాలలో బుర్రకథ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

గజపతినగరం: మండల కేంద్రంలోని రామాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఎం.వెంకటాపురం, దావాలపేట, బూడిపేట, ఎన్.జి.ఆర్ పురం, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై రామాలయంలో కొలువైన శ్రీనివాసుడికి ప్రత్యేక ముడుపు పూజలు చేశారు. తమ కోర్కెలు తీరాలంటూ ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకుడు శ్రీనివాసాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



ముడుపు సేవలో పాల్గొన్న భక్తులు

ఉత్సాహంగా మారథాన్



రాజీవ్‌క్రీడా మైదానం నుంచి ప్రారంభమవుతున్న మారథాన్

విజయనగరం: సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలలో భాగంగా సెట్విజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మారథాన్ ఉత్సాహంగా సాగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవంలో భాగంగా నగరంలోని రాజీవ్ క్రీడామైదానం వద్ద జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామానందం మారథాన్‌ను ప్రారంభించారు. మెయిన్‌రోడ్, మూడులాంతర్ల జంక్షన్, కోట జంక్షన్, సింహచలం మేడ జంక్షన్, గంటస్తంభం మీదుగా రాజీవ్ క్రీడామైదానం వద్దకు మారథాన్ చేరుకుంది. కార్యక్రమంలో సెట్విజ్ సిబ్బంది, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అచ్యుత్‌కుమార్, క్రీడాకారులు, యువత, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిషేధిత వస్తువులు రవాణా చేస్తే చర్యలు

- సీఐ వెంకటరావు

విజయనగరం క్రైమ్: నిషేధిత వస్తువులను సరఫరా చేసేందుకు సమాయత్తమయ్యే వారందరిపైనా కఠిన చర్యలు చేపడతామని రైల్వే లైన్స్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటరావు హెచ్చరించారు. గురువారం స్థానిక రైల్వే స్టేషన్ పోర్టికో వద్దనున్న రైల్వే ఆటో, టాక్సీ స్టాండ్ యూనియన్ నాయకులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైళ్లల్లో నిషేధిత వస్తువులను తరలించేందుకు వచ్చే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి సమాచారం అందించాలన్నారు. అనంతరం అనుమానాస్పద ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేశారు. ఎస్సై రవివర్మ, సిబ్బంది పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న విశాఖ జీఆర్పీ లైన్స్ సీఐ వెంకటరావు